



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 18 సంచిక : 379 | 26-03-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై



- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు.

వార్త 2లో



## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

**ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన**

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీ కరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి.

వార్త 2లో

## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

**ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు**

**పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**



హైదరాబాద్,

ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంౖ తాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్స్రృ హాలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టి ఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్దే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్–టు–బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.



2

## దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం**

**స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం**

**ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి**

గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



వార్త 2లో




## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

**నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత**

**బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు**

వార్త 2లో

## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

**స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.



2 లో..

## పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

**కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి.




2 లో..

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

## నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల

## పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా

## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు

## ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి



జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించుకోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్ళు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్–జై సంవిధాన్–జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

## ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్, , అక్షరకలం ప్రతినిధి

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్దానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# తెలుగు రాష్టాల్లో పెట్రోల్ కొరత

## నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

## బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

హైదరాబాద్, , అక్షరకలం ప్రతినిధి

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది్గ÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఐ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఐ, ఎక్షఅఐ, ఃఖఅఐ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ÷ూక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఖాళీ చేయండి

## అక్బర్ రోడ్డు కార్యాలయం ఖాళీకి నోటీసులు

న్యూఢిల్లీ,

దేశ రాజధానిలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి అధికారులు నోటీసు అందించారు. ల్యుటియన్స్ జోన్ ఖాళీ చేయాలని అక్బర్ రోడ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి ఎగ్జిట్ నోటీసు ఇచ్చారు. అలాగే 5వ నెంబర్ రైసినా రోడ్‌లోని యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ని కూడా ఖాళీ చేయాలని ఆదేశించారు. మార్చి 28లోపు రెండు ప్రాంగణాలను ఖాళీ చేయాలని డెడ్‌లైన్ విధించారు అధికారులు. 1978 నుంచి అంటే దాదాపు 48 ఏళ్ల నుంచి అక్బర్ రోడ్‌లోని ప్రధాన కార్యాలయం కేంద్రంగా పార్టీ కార్యకలాపాలను కాంగ్రెస్ నిర్వహిస్తోంది. అయితే, బలవంతపు తొలగింపును అడ్డుకునేందుకు న్యాయపరమైన మార్గాలను పరిశీంచి కోర్టును ఆశ్రయించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు, గతేడాది కోట్లా మార్గ్‌లో తమ కొత్త ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. అయినప్పటికీ అక్బర్ రోడ్ ప్రాంగణాన్ని ఇంకా ఖాళీ చేయలేదు. పార్టీ కార్యకలాపాలు అక్కడే కొనసాగుతున్నాయి. అక్బర్ రోడ్ కార్యాలయంతో తమకు ఎంతో భావోద్వేగ బంధం ఉందని పలువురు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఈ భవనానికి చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఒకప్పుడు బ్రిటిష్ పాలనలో వైస్రాయ్ లార్డ్ లిన్లిత్‌గో కార్యనిర్వాహక మండలి సభ్యుడైన సర్ రెజినాల్డ్ మాక్స్‌వెల్ ఇక్కడే నివసించారు. 1960ల ప్రారంభంలో భారతదేశంలో మయన్మార్ రాయబారి అయిన డా.ఖిన్ కీ నివాసంగా ఉండేది. ఆ తర్వాత నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న డా.ఖిన్ కీ కుమార్తె ఆంగ్ సాన్ సూకీ చాలా సంవత్సరాలు అక్కడే నివాసం ఉన్నారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందింది. దీంతో పార్టీ చీలిపోయే పలిస్థితులు వచ్చాయి. ఇందిరాగాంధీ వర్గానికి పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఓ భవనం కావాల్సి వచ్చింది. ఇందిరా గాంధీకి విధేయుడైన అప్పటి రాజ్యసభ ఎంపీ జి.వెంకటస్వామి అక్బర్ రోడ్‌లోని తన బంగ్లాను ఇచ్చారు. ఇక, అప్పటి నుంచి కాంగ్రెస్ తరఫున ప్రధానమంత్రులైన రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ సహా అందరూ దీన్ని ప్రధాన కార్యాలయంగా కొనసాగించారు.




# దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలి

## రేవంత్ రెడ్డి మళ్లీ సిఎం కావడం కల్ల

## అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి: హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం అవుతానని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. దమ్ముంటే సిద్దిపేటలో తనపై పోటీ చేయాలంటూ రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ లాబీలో హరీష్ రావు చిట్‌చాట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తల్లకిందులుగా తపస్సు చేసినా రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని అన్నారు.అసెంబ్లీ నిర్వహణపై కూడా ఆయన విమర్శలు చేశారు. సభను సమయానికి ప్రారంభించడం లేదని, టీ బ్రేక్ పేరుతో గంటల తరబడి వాయిదాలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి రావడం, మంత్రుల సంసిద్ధత వంటి కారణాలతో సభను తరచుగా వాయిదా వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష గొంతును నొక్కుతున్నారని ఆరోపించిన హరీష్, అసెంబ్లీని మరో వారంరోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, రైతులు సహా అన్ని వర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని, మహిళా రిజర్వేషన్లను తమ పార్టీ స్వాగతిస్తుందని తెలిపారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆర్థిక, రాజకీయ నష్టం జరుగుతుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇక ఉద్యోగాల అంశంపై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని వ్యాఖ్యనించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం 16,978 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, మొత్తం 16 నోటిఫికేషన్లు మాత్రమే విడుదల చేశారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటోందని ఆరోపించారు. సంక్షేమ బోర్డుల పరిస్థితిపై కూడా హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 33 సంక్షేమ బోర్డులు ఉన్నప్పటికీ, వాటిలో 16కి మాత్రమే కార్యాలయాలు ఉన్నాయని, మిగిలిన 17 బోర్డులకు కార్యాలయాలు కూడా లేవని తెలిపారు. కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో 99 శాతం లాప్స్ అవుతున్నాయని, కేవలం 2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు.

# రాష్ట్రంలో ఎట్రోల్ కొరత లేదు

## డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు

## కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి

## కేంద్రమంతరి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

## అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం

## స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం

## ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,

గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

టెహ్రాన్,

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

### కాంగ్రెస్ పార్టీ అడ్ హక్ కమిటీ



అక్షర కలం /భద్రాచలం

ఇటీవల కాలంలో భద్రాచలం లోని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీకి సంబంధం లేని బిఆర్ఎస్.పార్టీకి చెందిన వ్యక్తి నక్క.ప్రసాద్,ఫోటోను,మా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం. శ్రీనివాస్, ఫోటోను మా పార్టీకి మరియు మా ప్రమేయం లేకుండా ఒక ఛానల్లో జడ్పిటిసి అభ్యర్థి ఎవరు అంటూ ఓటింగ్ పెట్టటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎప్పుడో కేసులకు భయపడి, స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీని విడిచి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థిగామీరుఎలానిర్ణయిస్తారు. కాంగ్రెస్ పార్టీలో జడ్పిటిసి అభ్యర్థిని నిర్ణయించేది హై కమాండ్,స్థానికంగా ఉన్నటువంటి అడ్ హక్ కమిటీ మరియు సీనియర్ నాయకత్వం మాత్రమే. ఇలాంటి మతిస్థిమితం లేని ప్రచారాలు చేస్తూ నవ్వుల పాలు అవ్వద్దు అని, ఇలాంటి చర్యలకు మున్ముందు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం అడ్ హాక్ కమిటీ హెచ్చరించింది. ఈకార్యక్రమంలోభద్రాచలం అడ్ హాక్ కమిటీ వైస్ చైర్మన్ సర్పంచ్ పూనెం. కృష్ణ , అడ్ హాక్ కమిటీ సభ్యులు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుచింతరేల. రవికుమార్,రత్నం.రమాకాంత్,రెండో వ వార్డు మెంబర్ బంబోతుల.రాజీవ్, భీమవరపు.వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ. నరేష్ ,కాంగ్రెస్ నాయకులు పెద్దినేని. శ్రీనివాస్, బండారు.నాగేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల.కోటేష్ ,బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ ,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ. వెంకటేష్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి. ప్రదీప్,యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతరేల. అరుణ్ రాజ్, పదో వ వార్డు మెంబర్ నిట్టా.రాజు,పన్నెండో వ వార్డు మెంబర్ కారం.దుర్గారావు, పదమూడో వ వార్డు మెంబర్ తాటి. ఉదయ్ కుమార్,ఆర్ జి. సోషల్ మీడియాఅధ్యక్షులుకొత్త.శ్రీనివాస్,మాజీ గ్రంథాల చైర్మన్ మామిడి.పుల్లారావు,తదితరులు పాల్గొన్నారు.

# స్పూర్తి యాత్ర ముగింపు సభలో పి డి ఎస్ యు, రాష్ట్ర అధ్యక్షులు. కంపాటి.పృథ్వీ,





అక్షర కలం /భద్రాచలం

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు మూడు రోజులపాటునిర్వహించినస్పూర్తియాత్ర స్థానిక భద్రాచలం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ముగిసింది. ముగింపు సభలో పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై సమరశీల పోరాటాలకు రూపకల్పన చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సవరించి కనీసం ఇరవై శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని కోరారు.నెలల తరబడి పెండింగ్లో ఉన్న సంక్షేమ వసతి గృహాల డైట్ బిల్లులు విడుదల చేయాలని, ఎనిమిది వేల ఐదు వందల కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,రాష్ట్రప్రభుత్వపాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని,రెగ్యులర్ ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.భగత్ సింగ్ ఓ గొప్ప అధ్యయనశీలి అనీ,జైలు నుండి దేశ ప్రగతిలో విద్యార్థులు, యువత పాత్రపై అనేక రచనలు చేసారనీ వాటి నుంచి నేటి యువత అనేక అంశాలు నేర్చుకొనిఆచరణలో పెట్టాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమీషన్ చేసినసిఫారసులపై పునఃపరిశీలన చేయాలని కోరారు.అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాద చర్యలు వ్యతిరేకించాలనీ,అమెరికాతో భారత్ చమురువాణిజ్యఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని,నేడు చమురు, గ్యాస్ సంక్షోభానికి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలే కారణం అన్నారు.విద్యాసంస్థల్లో మతోన్మాద భావజాలాన్ని ప్రతిఘటించాలనీ, చరిత్ర పుస్తకాల్లో అంశాలను వక్రీకరించి,అబద్ధ, అశాస్త్రీయ అంశాలు చేర్చే పాలకుల విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం,మునిగల శివ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు శ్రావణి, అఖిల్,రామ్ చరణ్,నాయకులు వనజ తదితరులు పాల్గొన్నారు.


# వనపర్తి శ్రీ అక్షర పాఠశాలలో దారుణం మైనర్ బాలికపై లైంగిక దాడి

అక్షర కలం వనపర్తి :

వనపర్తిలోని అక్షర టాలెంట్ ప్రైవేటు పాఠశాలలో 3వ తరగతి చదువుతున మైనర్ బాలికపై అదే పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. 2 రోజుల క్రితం జరిగినప్పటికీ పాఠశాల మేనేజ్మెంట్ దాచిపెట్టి నిందితుడిని తప్పించారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టడంతో ఎస్ ఐ త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపినట్లు తెలుస్తుంది ఈ వ్యవహారంపై పోలీసులు పూర్తి విచారణ చేపట్టి నిందితుని పట్టుకొని సరేనా శిక్ష విధించాలంటూ బాధిత తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికే పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం



# న్యాయవాది మేకల దుర్గయ్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించిన చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ వైస్ చైర్మన్ పెండేల రాజు






అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు పట్టణ ప్రముఖ న్యాయవాది,మేకల దుర్గయ్య అనారోగ్యంతో, ఖమ్మంలో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. బుధవారం ఉదయం వారి గృహం ఇల్లందు పాడుకు కీర్తిశేషులు ప్రముఖ సీనియర్ న్యాయవాది మేకల దుర్గయ్య పార్థివ దేహనిన్ని తీసుక రావడంతో ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పిండేల రాజు దుర్గయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని , ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు పట్టణం లోని ఇల్లెందులపాడు కు చెందిన మేకల దుర్గయ్య ఇల్లందు, ఖమ్మం జిల్లా లో ప్రముఖ సీనియర్ న్యాయవాదిగా గుర్తింపు పొంది సివిల్ కేసులలో మంచి పేరు ప్రఖ్యాతలను కలిగి ఉన్నారని, మంచి మనిషిగా సౌమ్యుడిగా, సందేహా ల నివృత్తికోసం తన దగ్గరికి వచ్చిన ప్రజలను ఎంతో మర్యాదగా ఆహ్వానిస్తూ కూర్చోబెట్టి సందేహాలను నివృత్తి చేసే వాడని, పేద మధ్యతరగతి ప్రజల కేసుల విషయంలో ఆర్థికంగా ఇబ్బంది పెట్టకుండా సహకరించే వారని ఇలాంటి న్యాయవాది చిన్న వయసులోనే మృతి చెందడం వారి కుటుంబానికే కాక ఇల్లందు, జిల్లా ప్రజలకు ఎంతో తీరని లోటని వారు అన్నారు. ఇల్లందు పట్టణ ప్రజలకే కాక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రజలకు ఎంతో సేవ చేసిన ఘనత ఆయనకే దక్కింది అనేది అందరికీ తెలిసిన విషయమే అని వారు తెలియచేశారు. సమాజానికి, న్యాయవ్యవస్థకు ప్రత్యేక సేవలు చేసిన లాయర్ దుర్గయ్య లేకపోవడం తీరని లోటు అని వారు తెలిపారు.

పార్థివ దేహం సందర్శించిన చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కమల్ కోరి , శృతి రమేష్ , గందే సదానందం, మేరుగు కార్తీక్, వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండవ వార్డు ప్రెసిడెంట్ షేక్ సలీం , మాజీ కౌన్సిలర్ యాకుబ్, రత్తారపు మల్లేశ్వరి ,సాతెల్ల యాదగిరి ,నాగరాజు సంపత్ , పరమేష్ చంటి , దళిత రత్న మేకల శ్యామ్, సుమిత్ర స్టూడియో సుకాంత్ మిత్ర , కమల్, బిలకంటి పద్మ గ, నాని , కూతురు రాములు ,రామ కృష్ణ , చాంద్ ,కూతురు రవి, తదితరులు పాల్గొని దుర్గయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీ కే ఇవ్వాలని ఇల్లందు డిపో వద్ద సిఐటియు ధర్నా




అక్షర కలం / ఇల్లెందు.

విద్యుత్ బస్సులను ఆర్టీసీ కే ఇచ్చి ఆర్టీసీని బలోపేతం చేయాలనీ సిఐటియు డిమాండ్ చేస్తూ ఇల్లందు ఆర్టీసీ డిపో వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల విధానంలో మార్పు చేయాలని, జిసిసి పద్ధతిని రద్దు చేయాలని, ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసీకి ఇవ్వాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులు సమకూర్చుకునేందుకు అవకాశం ఇవ్వాలని, బడ్జెట్లో సరిపడ నిధులు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల ఆపరేషన్ ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయోబిలిటీ గ్యాప్ ఫండ్) ను ఆర్టీసీకి ఇవ్వాలని, విద్యుత్ బస్సులో బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసీ వర్క్ షాప్ లలో చేయించాలని ఇందుకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని, ప్రజల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని, పిఎంఈ డ్రైవ్ పథకం లో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసీ చేసే రెట్రో ఫిట్మెంట్ బస్సులకు కూడా వర్తింపజేయాలని, ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని వెంటనే అందించాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు, కామ నాగరాజు, వెంకన్న, లక్ష్మణ్ పాసి,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో నిరసన ప్రదర్శన జరిపిన పెన్షనర్లు.

అక్షర కలం / ఇల్లందు.

రాష్ట్ర పెన్షనర్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం ఇల్లందు మండల కేంద్రంలో ప్రభుత్వ పెన్షనర్లు నిరసన ప్రదర్శన జరిపి ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం ఎం చారి మాట్లాడుతూ ‾ యాక్ట్ ను ఉపసంహరించాలని కోరారు.పెన్షన్ దారులందరికి ఆరోగ్య కార్డులు ఉచితంగా పంపిణీ చేయాలనీ, బకాయి పడ్డ డి. ఏ లను వెంటనే విడుదల చేయాలనీ తెలిపారు. పి.ఆర్.సి రిపోర్ట్ ను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలనీ కోరుతూ స్థానిక పెన్షన్ రన్ భవన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ ద్వారా ప్రధాన మంత్రి వినతిపత్రం




అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పెన్షనర్ల ఇల్లందు మండల అధ్యక్షులు డి.స్వామిదాస్ మాట్లాడుతూ ఈ యాక్ట్ ను అమలు చేయడం వలన పెన్షన్ దారులకు జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి యం యం చారి తోపాటు ఆర్థిక కార్యదర్శి సి. హెచ్.రమేష్, కార్యదర్శులు రాంబాబు, ముత్తయ్య, రామ్మూర్తి, లక్ష్మయ్య, కృష్ణప్రసాద్, రాజయ్య, భావనారాయణ, విజయకుమార్, సుధాకర్, రాజమణి,లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# నాయీబ్రాహ్మణ సేవ సంఘం విద్యార్థి వసతి గృహ నిధుల దుర్వినియోగం కేసులో నిందితులకు 6 నెలల జైలు శిక్ష, జరినామా

నల్లగొండ అక్షరకలం



నల్లగొండ పట్టణంలోని నాయీబ్రాహ్మణ సేవ సంఘం రిజిస్టర్ నం.500/82 కు చెందిన విద్యార్థి వసతి గృహానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసిన కేసులో నల్లగొండ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి నిందితులకు శిక్ష విధించినట్లు నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్ తెలిపారు. బుధవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . నాయి బ్రాహ్మణ సంఘం నిధులు ఏడు లక్షల 35 వేల రూపాయలు దుర్వినియోగం చేశారని వారిపై చర్య తీసుకోవాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరపగా నయీబ్రాహ్మణ సేవ సంఘం విద్యార్థి వసతి గృహానికి చెందిన రూ.7,35,000/- మొత్తాన్ని సంబంధిత రికార్డులను దుర్వినియోగం చేస్తూ వేరొక సంఘం యొక్క బ్యాంకు ఖాతాకు బదిలీ చేసినట్లు విచారణలో నిర్ధారణ అయిందని తెలిపారుఈ కేసులో నిందితులుగా ఉన్న.సికిలంబట్ల యాదగిరి,.కంది మట్టపల్లి,కనుగుల అంజయ్య,నాంపల్లి శ్రీనివాస్,.గజవెల్లి సత్యం,యెలుగుబెల్లి కృష్ణమూర్తిఎటికల శ్రీనివాస్ అనే ఏడుగురు నిందితులను కోర్టు దోషులుగా తేల్చి, భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 420 కింద 6 నెలల సాధారణ కారాగార శిక్ష విధించడంతో పాటు ప్రతి ఒక్కరికి రూ.500/- జరిమానా విధించినట్లు తెలిపారు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని అలాగే ఐపిసి సెక్షన్ 417 కింద ప్రతి నిందితునికి రూ.1000/- జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందన్నారు.ఈ విధంగా మొత్తం గా నిందితులకు 6 నెలల జైలు శిక్షతో పాటు మొత్తం రూ.10,500/- జరిమానా విధించబడిందని తెలిపారు కేసును దర్యాప్తు చేసి దోషులకు శిక్ష పడే విధంగా చేసిన పోలీసులకు కోర్టు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నేలపట్ల సత్యనారాయణ కంది సూర్యనారాయణ నేలపట్ల రామయ్య నేలపట్ల రఘునాథం పగిడిపాల చంద్రయ్య చింతకుంట్ల చంద్రం దుగ్యాల లక్ష్మీనారాయణ కందిగిరి తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్ కర్నూల్ జిల్లా

సంఖ్య Gaz. No.54/2026
సంఖ్య No.G2/776/2025 Date: 18.02.2026.

భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII

(Declaration రూఢీ ప్రకటన)

నాగర్‌కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **ఎటిదార్‌పల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 2.08 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28** (MINOR-ML-10) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **2.08** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28** (MINOR-ML-10) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: ఎటిదార్‌పల్లి మండలం: తాడూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర స | సర్వే నెం/ ఎస్.డి నెం. | పట్టా/ ఇనాం మొ॥ | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి /తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణము | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 149 | పట్టా | మెట్ట | 0.09 1/2 | కొకుంట్ల శంకర్ గౌడు తండ్రి లక్ష్మయ్య (0.05) కొకుంట్ల యాదయ్య గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.04 1/2) కొత్త జయమ్మ భర్త కృష్ణారెడ్డి జి. జగదీశ్వర్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి జి. రాజేశ్వర్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి కె. కృష్ణారెడ్డి తండ్రి రాం రెడ్డి కె. శ్రీలత భర్త తిరుపతి రెడ్డి | 135 | VB | 134 | VB | [illegible] | 1 | [illegible] | 0.09 1/2 |
| 2. | 134 | పట్టా | మెట్ట | 0.24 | కొకుంట్ల కృష్ణయ్య గౌడు తండ్రి రాములు గౌడు (0.24) కె. నాగేశ్వరమ్మ భర్త కృష్ణయ్య కె. జయశ్రీ భర్త బాలస్వామి గౌడు కె. అరుణమ్మ భర్త శ్రీనివాసులు గౌడు కె. విజయలక్ష్మి కృష్ణయ్య గౌడు కె. కృష్ణమ్మ భర్త తిరుపతయ్య గౌడు కె. నారమ్మ భర్త అంజనేయులు గౌడు కె. సురేష్ గౌడు తండ్రి బాలయ్య గౌడు కె. తిరుపతయ్య గౌడు తండ్రి బాలయ్య గౌడు కె. నందిని భర్త యాదయ్య గౌడు కె. శాంతమ్మ భర్త శంకర్ గౌడు | 135 | VB | 133 | 135 | లేవు | లేవు | [illegible] | 0.24 |
| 3. | 135 | పట్టా | మెట్ట | 0.17 1/2 | కొకుంట్ల శంకర్ గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.09) కొకుంట్ల యాదయ్య గౌడు తండ్రి లక్ష్మయ్య గౌడు (0.08 1/2) కె. రాంచంద్రయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు కె. వెంకటయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు తిరుపతయ్య గౌడు తండ్రి రామస్వామి గౌడు | 137 | 149 | 136 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 4. | 133 | పట్టా | మెట్ట | 0.01 | సింగిరెడ్డి నాగాశ్విన్ తండ్రి జయరాం రెడ్డి గున్న విజయలక్ష్మి భర్త లోహిత్ రెడ్డి గున్న యుగందర్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి పి. మోహన్ రెడ్డి తండ్రి పరందాములు సి. సర్సింహ్మాగౌడు తండ్రి పరందాములు గున్న నరేందర్ రెడ్డి తండ్రి వాసుదేవారెడ్డి | 136 | 134 | VB | 135 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 136 | పట్టా | మెట్ట | 0.22 | గున్న యుగందర్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి (0.22) కె. రమేష్ గౌడు తండ్రి కృష్ణయ్య జి. విజయలక్ష్మి భర్త లోహిత్ రెడ్డి జి. అరుణ భర్త యుగంధర్ రెడ్డి | 137 | 133 | VB | 135 | లేవు | లేవు | [illegible] | 0.22 |
| 6 | 137 | పట్టా | మెట్ట | 0.14 | మదగాని వెంకటేష్ గౌడు తండ్రి రాములు (0.07) మదగాని శ్రీనివాసులు గౌడు తండ్రి సర్సింహ్మా గౌడు (0.07) పి. శివశంకర్ తండ్రి స్వామి యం. సీతాంబరం తండ్రి పుల్లయ్య యం. శ్రీనివాసులు గౌడు తండ్రి నరసింహ్మాగౌడు యం. ఈశ్వరమ్మ భర్త రాములు గౌడు యం. మహేష్ గౌడు తండ్రి రాములు యం. సంతోష్ గౌడు తండ్రి రాములు యం. కృష్ణయ్య గౌడు తండ్రి రాములు | VB | 136 | VB | 135 | లేవు | లేవు | [illegible] | 0.14 |
| | మొత్తము | | | ఎ.2.08 గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ అక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ వమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

Sd/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
Sd/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్
Sd/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్


DIPR RO No.1336/LA-PP/Advt/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే !

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్దం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37–38కి, అసెంబ్లీ సీట్లు 262–263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి. లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన పక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని




అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25:**

జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టి, అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్–కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎసిపిలు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్సి, ఎస్టి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న ఎస్సి, ఎస్టి సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సి, ఎస్టి అభివృద్ధి, కేసులు, ఎన్ ఫోర్స్ మెంటు అమలు అంశాలపై తీసుకుంటున్న చర్యలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్సి, ఎస్టి లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు నిర్మించుకోలేని వారికి గుత్తేదారుల సమన్వయంతో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రగతికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. దండేపల్లి లోని పివిటిజి, తాండూర్ లో ఎస్టి వసతి గృహాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన



సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సి, ఎస్టి, అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2023 డిసెంబర్ వరకు నమోదైన కేసులలో బాధితులకు గత సంవత్సరం 1 కోటి 34 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిర్వహణలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు ఇతర ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల నియంత్రణపై ఎస్సి, ఎస్టి లకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను గ్రామపంచాయతీలలో నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులపై అవగాహన కలుగుతుందని తెలిపారు. 2025 సంవత్సరంలో 117 అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని, కేసుల పరిష్కారంలో సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, సరైన ఆధారాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి యం కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, ఎటిడిఓ సురేష్, కలెక్టరేట్ బి విభాగం పర్యవేక్షకులు మధుసూదన్, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాంపుల ద్వారా పటిష్ట చర్యలు కలెక్టర్....

- వైద్య శిబిరం ఏర్పాటు ద్వారా గైనకాలజీ. సమస్యలపై బాలికలకు చికిత్సలు, అవగాహన...
- విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి...
- మెనూ పగడ్బందీగా అమలు....

**మెదక్ /కొల్చారం మార్చి 25(అక్షర కలం):-**

మెదక్ జిల్లా వెల్దుర్తి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆర్ బి ఎస్ కే హెల్త్ క్యాం ప్ పరిశీలన, లో కలెక్టర్ వెల్లడి



జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' అమలును కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో కస్తూరిబా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, మెస్ నిర్వహణ, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి, వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు.అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు., పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఆర్ బి ఎస్ కే ఆరోగ్య శిబిరం నిర్వహించి బాలికల గైనకాలజీ సమస్యలకు చికిత్సలు అందించడం తోపాటు , బాలికల ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.శిబిరాల ద్వారా చిన్నపాటి ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, ఉచితంగా చికిత్స మరియు అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని విద్యార్థినిల విద్యా సామర్థ్యాలుసంతృప్తినిచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన మెనూ పగడ్బందీగా అమలు చేస్తున్నారని చెప్పారు. డి.సి.హెచ్ఎస్ శివదయాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టిక ఆహార లోపం, ఐరన్, విటమిన్, థైరాయిడ్ ,కంటి సమస్యలు, నెలసరి సమస్యలు గుర్తించి వారి పూర్తిస్థాయిలో చికిత్స అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు 216 మందికి పరీక్షలు పూర్తయినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు హెల్త్ క్యాంప్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ పనుల పురోగతిని పరిశీలించిన.... - అదనపు ఎస్పీ ఎస్. మహేందర్...

**మెదక్ /కొల్చారం మార్చి 25(అక్షర కలం):-**

మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ ) కు సంబంధించిన



పెట్రోల్ బంక్ పనుల పురోగతిని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు.బుధవారం ఆవుసులపల్లి గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను తెలుసుకుని, అవసరమైన మౌలిక సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇంధన సౌకర్యం అందుబాటులోకి రావడం ద్వారా స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ గారి వెంట ఏఆర్ డియస్పి రంగా నాయక్, ఆర్ఎస్సై మహిపాల్ సిబ్బంది ఉన్నారు.

## సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా...

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...

**మెదక్ /కొల్చారం మార్చి 25(అక్షర కలం):-**

సక్రమంగా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో మార్కెట్ యార్డ్ దగ్గరగా ఉన్న ఎం ఎల్ ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పెండింగ్ ఉన్న రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ



రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్‌లైన్ రికార్డులను, వెయిం గ్ యంత్రాల రిసిప్ట్‌లను పరిశీలించారు. మూడు నెలల బియ్యం సరఫరా గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగదీష్,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలే ప్రాణరక్షణకు కవచం

**జానంపల్లి లో అవగాహన కార్యక్రమం -- మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి పిలుపు**

**గండీడ్, మార్చి 25 (అక్షర కలం):**


రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. జానంపల్లి లో బుధవారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, వేగ పరిమితులను అతిక్రమించడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు.




ట్రాఫిక్ నియమాలు మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచంలాంటివని, వాటిని విస్మరించడం అంటే ప్రాణాలతో ఆటలాడటమేనని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, కార్లలో సీటుబెల్ట్ వినియోగించాలి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే చిన్నపిల్లలకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి బ్యానర్లు ప్రదర్శిస్తూ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను శ్రద్ధగా వినిపించారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఎస్సై శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపిన కోహ్లీ



ఐపీఎల్ 2026 సీజన్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సిద్ధమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సన్నద్ధమవుతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ప్రాక్టీస్ క్యాంప్‌లో ముమ్మరంగా సాధన చేస్తోంది. మరో 5 రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్ తెరలేవనుండటంతో అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోంటుంది. ఈ సన్నాహకాల్లో భాగంగా ఆదివారం ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. జట్టులోని ఆటగాళ్లంతా రెండు జట్లుగా విడిపోయారు. ఒక జట్టుకు కృనాల్ పాండ్యా సారథ్యం వహించగా.. మరో జట్టును వెకంటేష్ అయ్యర్ నడిపించాడు. ఈ సన్నాహక మ్యాచ్‌లో జితేశ్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. 37 బంతుల్లోనే 81 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గత సీజన్ తరహాలోనే ఈ సీజన్‌లోనూ ఆర్‌సీబీ ఫినిషర్‌గా సత్తా చాటేందుకు రెడీ అయ్యాడు. అతని తర్వాత ఆస్ట్రేలియా ఆటగాడు టీమ్ డేవిడ్ 14 బంతుల్లో 36 పరుగులు చేశాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేష్ అయ్యర్ 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు.ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 బంతుల్లో 3 సిక్స్‌లతో 29 పరుగులు చేశాడు. తక్కువ పరుగులే చేసినా.. దూకుడుగా ఆడాడు. వెంకటేశ్ అయ్యర్‌ను మిడిలార్డర్‌లో ఆడించాలనే యోచనలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు సంబంధించిన ఒక వీడియోను ఆర్‌సీబీ ఫ్రాంచైజీ సోమవారం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ వీడియోలో కృనాల్ పాండ్యా మాట్లాడుతూ.. 'ఇది ఒక గొప్ప ప్రాక్టీస్ మ్యాచ్. భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, మంగేష్ యాదవ్ బౌలింగ్‌లో బాగా రాణించాడు. జితేష్ శర్మ, టీమ్ డేవిడ్, వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు'అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ జోరును తాజా సీజన్‌లోనూ కొనసాగించి టైటిల్ నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఫస్టాఫ్ షెడ్యూల్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. గౌహతిలో రాజస్థాన్ రాయల్స్, ముంబైలో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.


# 20 మంది కోర్ టీమ్ తో టీమిండియా సిద్ధం

క్రికెట్ ప్రపంచంలో అతిపెద్ద సమరం వన్డే వరల్డ్ కప్ 2027కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా సెలెక్టర్లు అప్పుడే తమ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేసేశారు. ఒకవైపు ఆటగాళ్లందరూ ఐపీఎల్ 2026 హడావుడిలో ఉంటే, మరోవైపు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మాత్రం మిషన్ 2027 కోసం 20 మంది కోర్ టీమ్ (ప్రధాన ఆటగాళ్లు)ను దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం సెలెక్టర్లు వేస్తున్న వ్యూహాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సౌతాఫ్రికా, జింబాబ్వేలోని పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామం. బంతి బాగా బౌన్స్ అవ్వడమే కాకుండా వేగానికి సహకరిస్తాయి. అందుకే సెలెక్టర్లు ఆరుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను తమ 20 మంది జాబితాలో చేర్చారు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణలతో పాటు యంగ్ సెన్సేషన్ హర్షిత్ రాణా కూడా ఈ రేసులో ఉన్నారు. అయితే, గత వరల్డ్ కప్‌లో వికెట్ల వేట సాగించిన మొహమ్మద్ షమీ పేరు ఈ లిస్టులో లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిట్‌నెస్, వయస్సు రీత్యా షమీని పక్కన పెట్టి యువతరం వైపు మొగ్గు చూపాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. చాలా కాలంగా అభిమానుల మనసులో మెదులుతున్న ప్రశ్న.. 2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉంటారా? అని. తాజా సమాచారం ప్రకారం, సెలెక్టర్లు సిద్ధం చేసిన 20 మంది జాబితాలో ఈ ఇద్దరు దిగ్గజాల పేర్లు కూడా ఉన్నాయి. జట్టుకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, రోహిత్, కోహ్లీ అనుభవం జట్టుకు అవసరమని సెలెక్టర్లు భావిస్తున్నారు. యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, ఇషాన్ కిషన్ వంటి యువ ఆటగాళ్లకు వీరిద్దరి మార్గదర్శకత్వం తోడైతే కప్పు గెలవడం సులువని బోర్డు యోచిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌ను సెలెక్టర్లు ఒక గొప్ప ఆడిషన్ లాగా చూస్తున్నారు. పీటీఐ రిపోర్ట్స్ ప్రకారం.. సెలెక్షన్ కమిటీ సభ్యులు దేశవ్యాప్తంగా వివిధ మైదానాల్లో జరిగే మ్యాచులను ప్రత్యక్షంగా వీక్షించనున్నారు.


# ఐసీసీ అవార్డుల్లో భారత్, పాక్ జోరు..

అంతర్జాతీయ క్రికెట్ మండలి ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రకటించింది. ఈసారి భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు చెరో అవార్డును దక్కించుకోవడం విశేషం. పురుషుల విభాగంలో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్, మహిళల విభాగంలో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన చేసినందుకు ఫర్హాన్ కు ఈ గౌరవం దక్కింది. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో మునుపెన్నడూ లేని విధంగా చెలరేగిపోయాడు. పాకిస్థాన్ జట్టు సూపర్-8 దశలోనే నిష్క్రమించినప్పటికీ, ఫర్హాన్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. కేవలం 6 ఇన్నింగ్స్‌ల్లోనే 76.6 సగటుతో 383 పరుగులు రాబట్టాడు. ఇందులో రెండు అద్భుతమైన సెంచరీలు ఉండటం గమనార్హం.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA





# అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.

# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.






అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# బ్యాంకర్లందరికీ డెడ్ లైన్

## నిర్దేశిత లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### మార్చి 30 లోపు రుణాల గ్రౌండింగ్ పూర్తి కావాలి

### నల్గొండ జిల్లా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

### రూ. 16,861 కోట్లతో ప్రణాళిక

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధామ్య పథకాల తో పాటు, అన్ని పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కోరారు. బుధవారం అయన కలెక్టర్




కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, డిసెంబర్ 2025 త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకుల నియంత్రణ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్షించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధికై ప్రభుత్వం పలు పథకాలను బ్యాంకుల సహకారంతో అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు, చిన్న మధ్యతరగతి ఔత్సాహిక వేత్తలకు ఇచ్చే రుణాలు, టర్మ్ లోన్లు, డి ఆర్ డి ఏ, మెప్మా, ఎస్సి, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే






తదితర రుణాల గ్రౌండింగ్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని, పై అన్ని అంశాలపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వాటిని సాధించాలని కోరారు. గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ద్వారా వివిధ రంగాలలో ఇస్తున్న శిక్షణలో భాగంగా చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అతి పేదవారు రుణాల కోసం చేసుకున్న దరఖాస్తులను బ్యాంకర్లు పెద్ద మనసుతో జాప్యం చేయకుండా మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆర్ సెటీ సంస్థ శిక్షణ సమయంలోనే శిక్షణ పొందుతున్న వారికి లోన్ కు ఎలా దరఖాస్తు చేసుకోవాలో, ఎలాంటి బ్యాంకులను సంప్రదించాలో తెలియజేయాలని ఆర్ సెటి డైరెక్టర్ ను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో మిగిలిపోయిన వ్యవసాయ రుణాలతోపాటు, ప్రాధాన్యత రంగాలైన గృహ నిర్మాణం, విద్య రుణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కోరారు. చిన్న, మధ్య తరహా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఇచ్చే రుణాల విషయంలో అన్ని బ్యాంకులు వారి లక్ష్యాల సాధనను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లాంటి బ్యాంకులు విద్యా రుణాలపై దృష్టి సారించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేసే బ్యాంకు లింకేజీ, మెప్మా ,సెర్ప్, ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే పథకాలపై కూడా బ్యాంకర్లు ఈ నెల 30 లోపు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా బ్యాంకుల సహకారంతో జారీ చేసే కిసాన్ క్రెడిట్ కార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. వివిధ రుణాల గ్రౌండింగ్ పై ఆయా బ్యాంకులవారీగా జిల్లా కలెక్టర్ కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల యూనిట్ల గ్రౌండింగ్, పెండింగ్ ,సమస్యలపై జిల్లా కలెక్టర్ తో పాటు, బ్యాంకర్ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఆధ్వర్యంలో 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 16,861 కోట్ల రూపాయల తో రూపొందించిన సామర్థ్య ఆధారిత రుణ ప్రణాళిక (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026- 27) ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆర్బీఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ డిడిఎమ్ వినయ్, నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శంకర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల నియంత్రణ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వానం



**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో నిర్వహించనున్న శ్రీరామనవమి వేడుకలకు నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం మున్సిపల్ ప్రముఖులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు , స్థానిక శివాలయం నూతనంగా నిర్మించిన ఆలయ గోపురాన్ని ప్రారంభించాల్సిందిగా ఎమ్మెల్యే కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి రావడానికి ఎమ్మెల్యే వేముల వీరేశం తన అంగీకారాన్ని తెలియజేశారు. చిట్యాల గ్రామ ప్రజానీకం అందరూ అత్యధిక సంఖ్యలో హాజరై, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులు కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు పందిరి రమేష్ , దౌలతాబాద్ వాసు దేవ శర్మ , పందిరి శ్రీనివాసులు, జడల చిన్న మల్లయ్య యాదవ్, పాటి మాధవరెడ్డి, మారగొని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, బూర్గు కృష్ణయ్య, మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలు

### పోలింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయి

### ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి






**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

జిల్లా కేంద్రంలోని భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసామని ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటల నుడి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఆయన అన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కాగానే ఫలితాలు ప్రకటిస్తామని ఆయన తెలిపారు. భువనగిరి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి ముగ్గురు, జనరల్ సెక్రటరీ స్థానానికి ఇద్దరు, సహాయ కార్యదర్శి స్థానానికి ఇద్దరు పోటీలో ఉన్నారని ఆయన తెలిపారు. భువనగిరి బార్ అసోసియేషన్ లో మొత్తం 154 మంది సభ్యులున్నారని ఆయన తెలిపారు. ప్రతి సభ్యుడు అధ్యక్షులు గా ఒకరికి, ప్రధాన కార్యదర్శి గా ఒకరికి, మరియు సహాయ కార్యదర్శి గా ఒకరికి ఓటు వేయాల్సి ఉంటుంది. అనగా ప్రతి ఓటరు మూడు ఓట్లు వేయాలని ఆయన తెలిపారు. కొన్ని పోస్టులకు ఒకరే నామినేషన్ వేయడంతో వారిని ఏకగ్రవమైనట్లు ప్రకటిస్తామన్నారు. కొన్ని పోస్టులకు ఎవ్వరూ నామినేషన్ వేయలేదని, నూతన కమిటీ నిర్ణయం మేరకు వాటిని భర్తీ చేస్తామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిపించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు.

# టీజీ సెట్ ఫలితాల్లో గుండ్రంపల్లి విద్యార్థుల ఘనత

**అక్షరకలం : చిట్యాల**

రాష్ట్ర ప్రభుత్వం 5వ తరగతి ప్రవేశాల కోసం ఫిబ్రవరిలో నిర్వహించిన టీజీ సెట్ 2025 ఫలితాల్లో చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ప్రవేశ పరీక్షలో గ్రామానికి చెందిన 15 మంది విద్యార్థులు అర్హత సాధించి, వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపల్ దోర్నాల శివ తెలిపారు. గురుకుల పాఠశాలలకు ఎంపికైన వారిలో కోయగుర శివ చరణ్, ?బోడిగే ఉపేక్ష, కంకల శ్రేష్టి, జోగు గహణ ?మారగోని అక్షర, అరిగెల నిఖిల్, ఉయ్యాల నిహాల్, సుక్క అశ్విత, కల్లెం మోక్షిత్, ?నమ్ముల నిషిత్, కోయగుర శ్రీలేఖ, బొడిగె సాన్వి, మైల సాహితి,రాచకొండ మౌర్య, ?పగడాల సాయి, చైతన్య ఉన్నారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ దోర్నాల శివ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి రామలింగం, శశిరేఖ, సౌమ్య, శ్రేయ తదితరులు పాల్గొన్నారు....



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

### మున్సిపల్ కమిషనర్ ను కోరిన కౌన్సిలర్లు

### బర్రె పూజిత జహాంగీర్, జాలిగం విఘ్నేష్



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి లో రానున్న ఎండాకాలంలో మంచినీటి కొరత లేకుండా చూడాలని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం కు మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ బర్రె పూజిత జహాంగీర్, జాలిగం విఘ్నేష్ లో మాట్లాడుతూ భువనగిరి లోని 22,23 వ వార్డుల్లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని బోర్లను ఫ్లషింగ్ చేయించి, మోటార్లు బిగించాలని కోరారు. మున్సిపాలిటీ లో వీధి దీపాలు, అత్యవసర అవసరాలకు సంబంధించిన వాటిని ఎజెండా అంశంగా పెట్టి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె నరేందర్, ఐలాపురం బాబు, కరకాల రమేష్, క్రాంతి,బాబు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.

**అక్షర కలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని జమీలాపేట గ్రామంలో మడిపడగ



బాలరాజు కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి పింగల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజలకు వరం లాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ , గ్రామ సర్పంచ్ బండారి మహేందర్, ఉప సర్పంచ్ తిప్పబోయిన బాలమణి మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజ్, మాజీ ఎంపీటీసీ యరకల పాండు రంగం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, నవీన్, వంశీ, సతీష్ , వార్డ్ సభ్యులు , పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పోచంపల్లిని టూరిజం హబ్, వ్యాపార కేంద్రంగా గుర్తింపుకు కృషి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మున్సిపాలిటీ చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో, ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం మరియు టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్ మరియు చేనేత వృత్తిదారుల ఇండ్లను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మానేజ్మెంట్ టీం తో కలసి పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి అక్కడ జరిగే పనులను



త్వరత్వరత్తిన పూర్తి చేయాలని టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు తదుపరి పోచంపల్లి చేనేత సహకార సంఘం సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక సూచనలు చేశారు. టూరిజం మరియు చేనేత రంగాల అభివృద్ధి ఒకదానికొకటి అనుసంధానమై ఉండేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు. పోచంపల్లిని టూరిజం మరియు చేనేత కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పోచంపల్లి మండలం లోని జలాల్ పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నైపుణ్యాభివృద్ధి కోర్సులపై శిక్షణ ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చేనేత రంగానికి సంబంధించిన నూతన డిజైన్లు రూపొందించుటకు ఔత్సాహిక చేనేత కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. తదుపరి పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను, లేక్ వ్యూ పార్క్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా చేనేత శాఖ ఏ.డి ఎ.శ్రీనివాస రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# గొర్రెల పెంపకం దారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి

## మాజీ మంత్రి హరీష్ రావు కు వినతి
## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్

యాదాద్రి భువనగిరి అక్షరకలం



తెలంగాణ రాష్ట్రంలోని గొర్రెల కాపరుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని మాజీ మంత్రి టి. హరీష్ రావు కు వినతి పత్రం గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది కుటుంబాలు గొర్రెల పెంపకాన్ని ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్నారని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొర్రెల పెంపకం ఒక ముఖ్యమైన వృత్తిగా కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం గొర్రెల కాపరులు అనేక ఆర్థిక, ఆరోగ్య మరియు మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో గొర్రెల కాపరుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మాజీ మంత్రి హరీష్ రావు ను వారు కోరారు. గొర్రెలకు భీమా, ఇన్సూరెన్స్, మరియు ఎక్స్ గ్రేషియా కొరకు ప్రత్యేక పాలసీ అమలు చేయాలని, ప్రతి రెండు మండలాలకు ఒక మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని, వాటిని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు అనుబంధంగా పనిచేయాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మాజీ మంత్రి హరీష్ రావు కు వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవవ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షులు జల్లి నర్సింహులు కురుమ, ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, దేశబోయిన నర్సింహా, కోమల్ల కుమార్, జిల్లా యాదవ సంఘం నాయకులు నక్కల చిరంజీవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో కొండమల్లేపల్లి పశువుల సంత వేలం..

## 3.80 కోట్లకు దక్కించుకున్న భాస్కర్ రెడ్డి



అక్షరకలం దేవరకొండ



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పశువుల సంత వేలం పాట బుధవారం అత్యంత హోరాహోరీగా సాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సంత ధర రికార్డు స్థాయికి చేరుకుంది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర (అప్‌సెట్ ప్రైస్) 1,26,60,043 రూపాయలు కాగా, వేలంలో అది ఏకంగా 3,80,01,000 (మూడు కోట్ల ఎనభై లక్షల ఒక వెయ్యి) రూపాయల వద్ద ముగిసింది. జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ ప్రారంభమైంది. వేలం మొదలైనప్పటి నుంచి పలువురు పోటీదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే, కల్వకుర్తికి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి పట్టుదలతో వేలం పాడి, అత్యధిక ధరకు సంతను దక్కించుకున్నారు.

### నాలుగో ప్రయత్నంలో సఫలం

గత మూడు పర్యాయాలుగా వేలంలో పాల్గొన్నప్పటికీ సాంకేతిక కారణాలు లేదా ఇతర పోటీల వల్ల భాస్కర్ రెడ్డి సంతను దక్కించుకోలేకపోయారు. కానీ, ఈసారి నాలుగో ప్రయత్నంలో పట్టు వదలకుండా రికార్డు స్థాయి ధర పలికి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒక్కసారిగా మూడు కోట్ల ఎనభై లక్షల రూపాయలకు పైగా ధర పలకడంతో స్థానికులు మరియు రైతులు విస్మయానికి గురవుతున్నారు. ఇంత భారీ మొత్తంలో ఆదాయం రావడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలం ప్రక్రియ అంతా అధికారుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడింది.

# సీనియార్టీ ప్రాతిపదికనే జనగణన విధులు కేటాయించాలి

## తహసీల్దార్‌కు టీఎస్ యూటీఎఫ్ వినతి

అక్షర కలం ; చిట్యాల,



వచ్చే ఏడాది నిర్వహించనున్న జనగణన--2027 ప్రక్రియలో ఉపాధ్యాయులకు విధుల కేటాయింపు పారదర్శకంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం (టీఎస్ యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం చిట్యాల మండల తహసీల్దార్ విజయ సంఘం వినతి పత్రం సమర్పించారు. టీఎస్ యూటీఎఫ్ ?ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ చిట్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు శేషమల్ల నాగయ్య, గడగోజు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కీలక కార్యక్రమాల్లో జనగణన ఒకటని, ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అయితే, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి విధులను కేటాయించేటప్పుడు పూర్తిగా నిబంధనల మేరకు, సీనియార్టీ ప్రాతిపదికన మాత్రమే నియామకాలు జరపాలి. ?ఎలాంటి పక్షపాతం లేదా అక్రమాలకు తావులేకుండా సమానత్వంతో బాధ్యతలు అప్పగించాలి అని అన్నారు. ?కీలక విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు పనిభారం పెరగకుండా, క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా తహసీల్దార్ కార్యాలయం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన తహసీల్దార్, నిబంధనల ప్రకారమే విధుల కేటాయింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మరియు ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా టాప్రా జిల్లా అధ్యక్షుని కుమారుని వివాహ వేడుక

## హాజరై, ఆశీర్వదించిన పలువురు అతిథులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా టాప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు కుమారుడు చిరంజీవి అఖిల్ చంద్ర వివాహం శ్రావ్య తో బుధవారం స్థానిక సాయి కన్వెన్షన్ లో వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పట్టణంలోని పలువురు నాయకులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, జర్నలిస్టులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు, మహేశ్వరి దంపతులు, పడాల సంధ్యారాణి, ఆంజనేయులు దంపతులు,వారి బంధువులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొడారి వెంకటేష్, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎంపల్లి స్తత్తిరెడ్డి, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, బాలరాజు, సత్తయ్య , తదితరులు పాల్గొన్నారు



# నార్కట్‌పల్లిలో పోలీసుల తనిఖీలు

## పట్టుబడ్డ మైనర్లు తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

అక్షర కలం : నకరేకల్ నియోజకవర్గం




నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలో పరిధిలో బుధవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్సై పి. విష్ణుమూర్తి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో భాగంగా, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను పోలీసులు గుర్తించారు. నార్కట్ పల్లి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వాహనాలతో పాటు మైనర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించారు. అనంతరం మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని తల్లిదండ్రులకు ఎస్సై విష్ణుమూర్తి వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలను కారణం కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు...

# తల్లిదండ్రులే ప్రథమ గురువులు..ప్రత్యక్ష దైవాలు

చౌటుప్పల్,(అక్షర కలం):



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు.



తల్లిదండ్రులే ప్రథమ గురువులు ప్రత్యక్ష దైవాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం మన్నే వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం పురపాలక కేంద్రంలోని వలిగొండ రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమన్ని పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత బన్స్ తో కలిసి సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చినుకని యువరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులు తమను కని పెంచిన తల్లిదండ్రుల పాదాలను కడిగి నీటిని శిరస్సుపై చల్లుకున్నారు.తల్లిదండ్రుల త్యాగాన్ని అభినందిస్తూ వారి పాదాలకు పాదాభివందనం చేశారు.తల్లితండ్రులు తమ పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సహస్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చినుకని యువరాజు మాట్లాడుతూ అమ్మనాన్నలు జీవితానికి మూల స్తంభాలు,నిస్వార్ధ ప్రేమకు నిలువెత్తు రూపాలన్నారు.అమ్మ ఆప్యాయతను,నాన్న బాధ్యతను పంచుతూ పిల్లల భవిష్యత్తు కోసం తమ జీవితాలను త్యాగం చేస్తారన్నారు.పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అరుదు,పాఠశాల తల్లితండ్రుల పూజ చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పాఠశాల డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపీచంద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి తలంబ్రాల సేకరణ

చౌటుప్పల్,(అక్షర కలం):



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 27 శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం జరుగుతున్న సందర్భంగా శ్రీ సీతారాముల తలంబ్రాలు,వడ్లు వలిచి తయారు చేసే కార్యక్రమం చౌటుప్పల శ్రీ సీతారామచంద్ర స్వామి మహిళా భక్త మండలిచే నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ప్రతి సంవత్సరం ఒడ్లువలచి తలంబ్రాలు చేయడం మాఅదృష్టంగా భావిస్తున్నామని చౌటుప్పల ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగాలని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ సంధ్య దేవాలయ ధర్మకర్త వర్కాల వెన్నెల,వెన్ రెడ్డి సంధ్య,బొబ్బిళ్ళ సంధ్య, కామిశెట్టి శ్రీదేవి ఉప్పల కుసుమ,ముత్యాల రామ నర్సమ్మ మచ్చ అంబిక డాక్టర్ మంచి కంటి రాజేశ్వరి,ఉప్పల దీపిక,వనం మమత,దాడి పద్మ నిమ్మల అండాలు, జూకంటి రేవతి,గర్దాసు లక్ష్మి, యామిని,మల్లె శాలిని,రాజపేట శ్రీలత మామిడి వెంకటమ్మ,నెక్కంటి అనూష,రమాదేవి బద్దంస్వప్న,కథాల ఆశ,గోషిక లక్ష్మి,బొడిగె లావణ్య, మచ్చ అంబిక,తదితరులు,పాల్గొన్నారు.

# బిసి గురుకులంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్లచే విద్యార్థులకు వైద్య పరీక్షలు...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కె) డాక్టర్లచే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బుధవారం నాడు ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంపుకు నల్లగొండ ఆర్బీఎస్కే డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో వచ్చిన వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు వ్యాధులను గుర్తించి ముందుగానే చికిత్స అందించాలనే లక్ష్యంగా భారత ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్.హెచ్.ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ను ప్రవేశపెట్టిందని అంగన్వాడీలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, పిల్లల మరణాల రేటును తగ్గించి మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం ఈ (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 600 మంది విద్యార్థులకు మూడు రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ రాంబాబు, చిన్న పిల్లల డాక్టర్ మంగత,, డాక్టర్ రజిత, డాక్టర్ మానస ,డాక్టర్ నాగజ్యోతి, సునీత, లలిత, హెల్త్ సూపర్వైజర్ రజిని తదితరులు పాల్గొన్నారు.



# నందికొండ మున్సిపల్ లో బడ్జెట్ సమావేశం...

## 2025 - 26 సవరించిన అంచనాలు...
## 2026 - 27 ప్రతిపాదన బడ్జెట్ కు ఆమోదం...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ..

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కార్యాలయం నందు 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం చైర్పర్సన్ మానస స్వర్ణ , వైస్ చైర్మన్ ప్రసాద్ ,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించి బడ్జెట్ అంచనాలను 2026 - 27 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదన బడ్జెట్ ను కమిషనర్ అశోక్ రెడ్డి వివరించారు.బడ్జెట్ అంచనా ఆదాయం రూ.2,647.00 లక్షలు మరియు అంచనా వ్యయం రూ.2,647.00 లక్షలు కాన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చిన్న మధ్య తరహా పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలి

## ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య





**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 25 :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతం నుండి బుధవారం రోజున హైదరాబాద్ సమాచార భవన్ ముందు తలపెట్టిన జర్నలిస్టు పోరాట హక్కుల కొరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి హుస్నాబాద్ ప్రాంతం నుండి జర్నలిస్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మిత్రులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టులపై వివక్ష నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జర్నలిస్టుల చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నడుస్తున్న చిన్న మధ్యతర పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలని, అడ్వర్టైజ్మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని, జర్నలిస్టులకు అక్రెడిటెషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని చిన్న మధ్య తరహా పత్రికలను ఎంఫానాల్మెంట్ చేర్చాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పందులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై నిర్లక్ష్యం కొనసాగితే చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి, టి డబ్ల్యూ జేఎఫ్ కోఆర్డినేటర్ బాబురావు కేంద్ర కమిటీ సభ్యులు వరయోగుల మురళీధర్ స్వామి జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ ఉపాధ్యక్షుడు ఆకుల రాజు సభ్యులు చిట్టెంపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన్యాంబావి దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

## గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గూడూరు కొండారెడ్డి

**కందుకూరు, మార్చ్ 25,(అక్షర కలం)**



మార్చ్ 31 తేదీ నుండి ఏప్రిల్ 3 వరకు జరగబోయే శ్రీదేవి భూదేవి సామెత స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామి మన్యాంబావి దేవాలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ల్థ?మూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గూడూరు కొండారెడ్డి పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లేమూర్ గ్రామం లో మార్చ్ 31 తేదీ నుండి ఏప్రిల్ 3 వరకు జరగబోయే శ్రీదేవి భూదేవి సామెత స్వయంబు శ్రీ వెంకటేశ్వర స్వామి మన్యాంబావి దేవాలయ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిధులు తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్ధిల్లా శ్రీధర్ బాబు, ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ వైస్ ఎస్ షర్మిళ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ చరణ్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రజావాణి ఇంచార్జి జిల్లెల చిన్నరెడ్డి గారిని ల్థ?మూర్ గ్రామ మాజీ సర్పంచ్, వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గూడూరు కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామం లో అత్యంత వైభావంగా జరిగే ద్వితీయు బ్రహ్మోత్సవాలకు కందుకూరు, మహేశ్వరం మండలల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరువుతున్నారు కావున అందరు నాయకులు, ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ రహీమ్,గూడూరు రవీందర్ రెడ్డి, మంచాల భాస్కర్, ఉదయ్ రెడ్డి,గుర్రం సత్తయ్య గంగరి దర్శన్,గుల్వి నర్సింహా,రఘునాథ్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు.. జిల్లా కలెక్టర్

**సూర్యాపేట జిల్లా మార్చి 25 (అక్షర కలం)**

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో వెబెక్స్ ద్వారా జిల్లా ఎస్పీ కే నరసింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న 6 ఇసుక రిచ్ లలో అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడితే బైండవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించుట గాను ఆన్లైన్లో నమోదు చేపించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి పోలీస్, రెవిన్యూ, మైనింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీంను ఏర్పాటు చేయాలని, ఈ టీం జిల్లాలోని ఇసుక రిచ్ లో పర్యటిస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 729 ఆమోదం పొందిన ఇసుక ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించాలని, సీసీ మరియు ఏఎన్పిఆర్ కెమెరా పర్యవేక్షణతో పాటు ప్రతి సాండ్ టాక్సీ రీచ్లో 24 గంటల పర్యవేక్షణ కోసం హై-ఎండ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏదైనా అనధికార వాహనం కెమెరాలో గుర్తిస్తే ఆ వాహనాన్ని బ్లాక్ చేయబడుతుందని, సీసీ కెమెరాతో అమర్చబడిన మొబైల్ వాహనం ద్వారా రీచ్ పరిసర ప్రాంతాలలో నిరంతరం సంచరిస్తూ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను తప్పనిసరిగా సందర్శించాలని, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్, 1 నుండి ఇసుక సరఫరాకు మ్యాన్యువల్ ఉండదని ఆన్ లైన్ ట్రాన్సిస్ట్ పాస్ సిస్టమ్(ఓటిపిఎస్), మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని, గ్రామపంచాయతీ సెక్రటరీ ఇసుక ఎంత కావాలో నిర్ధారిస్తే, సంబంధిత తహసిల్దార్ పర్యవేక్షణలో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తారని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు, మైనింగ్ ఏడి విజయ రామారావు, డిపిఓ యాదగిరి, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి బాలు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# గుడిసెలు లేని పల్లెలే కాంగ్రెస్ లక్ష్యం

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కుటుంబాల్లో ఆనందం

## ఎన్ డి తండా, గంగారాం గ్రామాల్లో ఇందిరమ్మ గృహప్రవేశాల్లో పాల్గొన్న

## మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, మార్చ్ 25,(అక్షర కలం)**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం ఎన్డీ తండా, గంగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్స్, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ సర్కార్ లోనే పేదలకు ఇస్తున్నామని చెప్పారు. సొంత ఊర్లోనే బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.5 లక్షలు ఇచ్చామని తెలిపారు. తొలి విడత ఇళ్లన్నీ పూర్తి కావొచ్చయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్, బస్సు ప్రయాణం ఇస్తున్నామని తెలిపారు. కొత్త పెన్షన్లు సహా ఇతర హామీలను దశలవారీగా అమలు చేస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, మహిళలతో కలిసి మిఠాయిలు పంచారు. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి రాకతో గ్రామస్థులు, కాంగ్రెస్ శ్రేణులు, ఇళ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసి... ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ, మార్కెట్, దేవాదాయ, గ్రామ, బూత్, మండల కమిటీలు, మహిళా నాయకురాళ్లు సహా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలందిస్తున్న పోచంపల్లి బ్యాంక్

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశం

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

## బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్

**మహేశ్వరం, మార్చ్ 24,(అక్షర కలం)**

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పోచంపల్లి బ్యాంక్ సేవలు అందిస్తుందని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్ అన్నారు.పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 52వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం నాడు బ్యాంక్ ప్రధాన కార్యాలయంలోని కొంగరి భాస్కర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో బ్యాంక్ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక చర్చలు జరిగాయి. ?ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా బ్యాంక్కు 22 శాఖలు ఉన్నాయని, రానున్న రోజుల్లో మరింత విస్తరించి ఖాతాదారులకు మరింత చేరువవుతామని తెలిపారు. బ్యాంక్ అభివృద్ధికి పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు.అనంతరం బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్ వార్షిక నివేదికను సమర్పిస్తూ బ్యాంక్ ఆర్థిక స్థితిగతులను వివరించారు.?తేదీ 23.03.2026 నాటికి బ్యాంక్ గణాంకాలు, ?డిపాజిట్లు: రూ. 313.62 కోట్లు, ?రుణాలు రూ. 242.03 కోట్లు ?మొత్తం వ్యాపారం: రూ. 556 కోట్లు ?ప్రభుత్వ మరియు కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా తమ బ్యాంక్ ఆధునిక సాంకేతిక సేవలను అందిస్తోందని, ఖాతాదారులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ భరత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, ఎలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండుకావ్య, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, ముక్తాల నరసింహ, కోల్లి రామగోపాలరావు, మిర్యాల యాదగిరి, రాపోలు భావనా ఋషి, కోడమదుగు ఎల్లస్వామి, కొండ శంకరయ్య, కుడికాల బాలనరసింహ, బొగ్గ సిద్దిరాములుతో పాటు గత పాలకవర్గ సభ్యులు, వ్యవస్థాపకులు, వాటాదారులు, వివిధ శాఖల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.




# చేతివాటం ప్రదర్శిస్తున్న పలు శాఖ అధికారులు

## చేయి తడిపితేనే పనులు జరిగే దుస్థితి

## అ నీ శా దాడులు జరుగుతున్నా ఆగని అవినీతి

## గగ్గోలు పెడుతున్న పేద ప్రజలు

## పేదల జేబులు కొల్లగొడుతున్న పలు శాఖ అధికారులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం: సమాజంలో పుట్టుక నుంచి మరణం వరకు సాగే మనిషి జీవితంలో ప్రభుత్వ కార్యాలయాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఇదే అదనుగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఏర్పడే ప్రభుత్వాలు, ప్రభుత్వ కార్యాలయాలు పలువురు ప్రభుత్వ అధికారుల లాభార్జనతో ఎంతో మంది ప్రజలు ఆర్థికంగా సతమతమవుతున్న దుస్థితి నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో.. ఎటువంటి చార్జీలు లేకుండా ఉచితంగా అందించాల్సిన సేవలు పలు శాఖ అధికారులు అక్రమ సంపాదన ఆశ తో చేతివాటం ప్రదర్శిస్తూ పేద ప్రజల జేబులు కొల్లగొడుతున్నారనే ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి దాడులు నిర్వహిస్తున్నప్పటికి పలువురి అవినీతి అధికారుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. జిల్లాలో రోజు రోజుకు ఏ సీ బీ దాడుల్లో ఎంతోమంది అవినీతి అధికారుల లంచాలు బహిర్గతం అవుతున్నాయంటే.. పలు ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఏ విధంగా జరుగుతుందో అవగతమవుతోంది. ఇటీవలే జిల్లా కేంద్రమైన కలెక్టరేట్ లోనే ఓ అధికారి ఏ సీబీ వలలో చిక్కారంటే అవినీతి ఎటువంటి స్థాయిలో జరుగుతుందనేది.. చర్చనీయాంశంగా మారింది. దొరికితే దొంగలు అనే సామెత చందంగా మారింది. ఇంకా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతి జరుగుతుందో.. ఆలోచించాల్సిన అవసరం ఉందని పేద ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవినీతి, అక్రమాలకు పాల్పడిన పలు ప్రభుత్వ శాఖ ల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి పేదల కడుపుకొట్టే అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా అందించే సేవల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# భక్తి శ్రద్ధలతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం... వెన్నాచెడ్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా



**గండీడ్, మార్చి 25 (అక్షర కలం):**

మండలంలోని వెన్నాచెడ్ గ్రామంలో జరగనున్న శ్రీ శ్రీ బండమిది రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల మధ్య ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ పరిసరాలు శుభ్రపరచి, ప్రత్యేక అలంకరణలతో సిద్ధం చేస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించడం వెన్నాచెడ్ గ్రామానికి ప్రత్యేకతగా నిలుస్తుందని, ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య మాట్లాడుతూ, రామస్వామి బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని, గ్రామ యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు, యువకులు, పెద్దలు సమిష్టిగా కృషి చేస్తే ఉత్సవాలు మరింత భక్తిరసభరితంగా జరుగుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, వాహన సేవలు, హరినామ సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమీప గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశముండటంతో భద్రత, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవికాంత్ రెడ్డి, మాజీ గ్రాజూ చైర్మన్ రాంరెడ్డి, శరణప్ప, రాములు గౌడ్, చెంద్రయ్య, మహేందర్, సంజీవులు, ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించుకున్నారు.

# ఇంధన కొరత వదంతులు నమ్మొద్దు

## తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు -- ఎస్పీ డి. జానకి హెచ్చరిక

**మహబూబ్‌నగర్, మార్చి 25 (అక్షర కలం):**

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాల కారణంగా ప్రజల్లో అనవసర ఆందోళన నెలకొంటోందని, దీని ఫలితంగా పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెరుగుతోందని తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా కొనసాగుతోందని



వివరించారు. ఎలాంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అపోహలకు లోనై ఒకేసారి ఇంధనం నిల్వ చేసుకునేందుకు పరుగులు తీయవద్దని సూచించారు. అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడం వల్ల ఇతర వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. ఇటీవలి రోజులుగా సోషల్ మీడియాలో కొన్ని అసత్య పోస్టులు, సందేశాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని, అవి పూర్తిగా నిరాధారమైనవేనని స్పష్టం చేశారు. నిర్ధారణ చేయని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళ పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అధికారిక వర్గాల ద్వారా విడుదలయ్యే సమాచారాన్నే నమ్మాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని ఎస్పీ తెలిపారు. వదంతులు వ్యాప్తి చేసి ప్రజల్లో భయభ్రాంతులు కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా సాధారణ జీవన విధానాన్ని కొనసాగించాలని, ఇంధన వినియోగంలో కూడా సంయమనం పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంధన సరఫరా కొనసాగుతుండటంతో ప్రజలు అపోహలను పక్కనపెట్టి సహకరించాలని కోరారు.

# ఆర్ఎంపి, పిఎంపి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్ ఎన్నిక

**మందమర్రి, మార్చి 25 అక్షర కలం ప్రతినిధి:**

ఆర్ఎంపి, పిఎంపి అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా గోనె గోవర్ధన్ ను సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణంలోని దొరల బంగ్లా ఏరియాలోని ఆర్ఎంపి సంఘం భవనంలో రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులందరూ సంఘం అధ్యక్షులుగా గోనె గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి సాంబమూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ధ్రువ పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన



అధ్యక్షులు గోనె గోవర్ధన్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, 24 గంటలు వారికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనను అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతను పెంచారని సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి లు కట్ల శ్రీనివాస్, చింతల పోశం, మంద తిరుమలరెడ్డి, గాజుల శంకర్, ఏ లక్ష్మణ్, గోనె సత్యం, శ్రీనివాస్, రాజు దాము, గోనే శ్రీనివాస్, విజయ్ శర్మ, మతిన్ ఖాన్, కాన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు, చిన్న వ్యాపారులకు రుణాలే ప్రధాన లక్ష్యం

## డీసీసీబీ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం

**మహబూబ్‌నగర్, మార్చి 25. అక్షర కలం :**

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, చిన్న వ్యాపారులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సులభంగా రుణాలు అందేలా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం బుధవారం ప్రధాన కార్యాలయంలో ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ ఇన్‌చార్జ్ సీఈఓ సి. రవికాంత్ రెడ్డి గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, రుణాల పంపిణీ, డిపాజిట్లు, రుణ వసూళ్లు, డిఫాల్టర్ల వివరాలను సభ్యులకు సమగ్రంగా వివరించారు. అలాగే బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక ఫలితాలను కూడా సమావేశంలో ఉంచారు.

కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, మార్చి 25 నాటికి బ్యాంకు డిపాజిట్లు సుమారు ?489 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు ?753 కోట్ల స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు, ?1393 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, అలాగే వ్యవసాయేతర అవసరాల కోసం గణనీయమైన రుణాలను రైతులు, వినియోగదారులకు అందించినట్లు



వెల్లడించారు. రుణ వసూళ్లలోనూ మెరుగైన పురోగతి సాధించి, నిరర్థక ఆస్తులను 2.86 శాతానికి తగ్గించడం అభినందనీయమన్నారు. ఆర్బీఐ అనుమతులతో త్వరలోనే యూపీఐ సేవలు ప్రారంభించడంతో పాటు 14 కొత్త బ్రాంచ్‌లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. సొసైటీలలో ఉన్న మొండి బాకీలు, ఆర్థిక అసమతుల్యతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మార్చి 31, 2026 నాటికి ?2500 కోట్ల వ్యాపార టర్నోవర్ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే ?2400 కోట్ల టర్నోవర్ సాధించడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రుణాలపై అవగాహన అవసరం బ్యాంకు పథకాలు, రుణాలపై అవగాహన లేని ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించి చైతన్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేసి పునరుద్ధరణలు పొందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న వారికి మరింతగా రుణాలు విస్తరించాలని, వీరు మంచి రీపేమెంట్ సామర్థ్యం కలిగిన వర్గమని తెలిపారు. డిపాజిటర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని వర్గాలకు రుణాలు అందించాలని సూచించారు. నిబంధనలు తప్పక పాటించాలి డీసీసీబీకి ఎన్నికైన పాలక మండలి లేకపోవడంతో నియమించబడిన సభ్యులు, అధికారులు ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. కీలక నిర్ణయాల ముందు తనను సంప్రదించాలని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఆర్బీఐ నిబంధనల ప్రకారమే పని చేయాలని ఆదేశించారు. బ్యాంకు కార్యకలాపాల్లో పారదర్శకత, సమర్థత పెంపు కోసం చర్యలు తీసుకోవాలని, సభ్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఇంతకుముందు నిర్వహించిన ఐదుగురు సభ్యుల మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో బ్యాంకు పాలసీలు, పనితీరు, ఆర్థిక పరిస్థితులు, ఆర్బీఐ, నాబార్డ్ మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ సి. రవికాంత్ రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంక్ డీజీఎం బి. బాలు, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, డీసీఓ కృష్ణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పీఏసీ ఆడిటర్లు, సీనియర్ ఇన్స్పెక్టర్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా మేడ్చల్ సర్కిల్

- మురుగునీటిలోనే ప్రయాణం.. పట్టించుకోని అధికారులు !
- ఏరులై పారుతున్న మురుగునీరు.. అంటువ్యాధుల భయం
- వర్షం పడితే జలమయం.. చెరువులను తలపిస్తున్న రోడ్లు
- పురపాలక సంఘమే నయం.. జిహెచ్ఎంసిలో విలీనం శాపమైందా ?
- అధికారుల నిర్లక్ష్యం.. బాధ్యత ఎవరిది ?

**మేడ్చల్, మార్చి 25 (అక్షరకలం) :**

జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో ప్రజలకు అందించాల్సిన సౌకర్యాలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. గత కొంతకాలంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై, మురుగునీరు రోడ్లపై ఏరులై పారుతోంది. అడుగు తీసి అడుగు వేయాలంటేనే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న ఉత్సాహం, సమస్యల





పరిష్కారంలో అధికారులు చూపడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏరులై పారుతున్న మురుగునీరు.. అంటువ్యాధుల భయం :**

మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని ప్రధాన రహదారుల నుండి గల్లీల వరకు డ్రైనేజీ నీరు రోడ్లపైనే నిలిచిపోతోంది. డ్రైనేజీ పైపులు పూడిపోవడం, మేన్ హోల్స్ పొంగి పొర్లడం వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మురుగునీటి వల్ల దుర్వాసన వెదజల్లడమే కాకుండా, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వర్షం పడితే జలమయం.. చెరువులను తలపిస్తున్న రోడ్లు :**

సాధారణ రోజుల్లోనే పరిస్థితి ఇలా ఉంటే, చిన్నపాటి వర్షం కురిసినా మేడ్చల్ రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. సరైన వర్షపు నీటి కాలువలు లేకపోవడంతో, వర్షపు నీరు మురుగునీటితో కలిసి రోడ్లపై మోకాలోతు వరకు చేరుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఈ నీరు నేరుగా ఇళ్లలోకి, దుకాణాల్లోకి చేరుతుండటంతో సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తమవుతోంది.

**పురపాలక సంఘమే నయం.. జిహెచ్ఎంసిలో విలీనం శాపమైందా ? :**

మేడ్చల్ ప్రాంతం జిహెచ్ఎంసిలో విలీనం కావడమే తమకు శాపంగా మారిందని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గతంలో మేడ్చల్ పురపాలక సంఘంగా ఉన్నప్పుడు స్థానిక అధికారులు అందుబాటులో ఉండేవారని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించేవారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం జిహెచ్ఎంసిలో విలీనమయ్యాక ఆస్తి పన్నులు, ఇతర ఛార్జీలు భారీగా పెరిగాయి. కానీ, ఆ స్థాయిలో మౌలిక సదుపాయాలు మాత్రం కల్పించడం లేదు. పన్నులు చెల్లిస్తున్నా చెప్పుకోలేని అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. బాధ్యత ఎవరిది ? :**

డ్రైనేజీ సమస్యపై అనేకసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. "ఫిర్యాదు చేస్తే వస్తాం అంటారు.. కానీ ఎవరూ రారు" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఓట్ల సమయంలో కనిపించి, ఇప్పుడు సమస్యల వైపు కన్నెత్తి చూడకపోవడంపై నిరసన వ్యక్తమవుతోంది.

# ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యం

## రహదారి ప్రమాదాలు నివారించాలి

## బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్

**మందమర్రి, మార్చి 25 అక్షర కలం ప్రతినిధి:**

ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యం అని, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్



పార్టీలది అత్యంత కీలక పాత్ర అని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు. రహదారి భద్రత లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద ఎన్హెచ్ఏఐ పెట్రోలింగ్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించేలా చూడాలన్నారు. పమాదాల నివారణలో బాగంగా రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పర్స రమేష్, ఎస్ఐ గోపతి నరేష్, కాసిపేట ఎస్ఐ, ఎన్హెచ్ఏఐ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యాన నర్సరీల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25:**

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూరు పరిధిలోని ఉద్యాన నర్సరీల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల 100 ఎకరాల తోటను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, ఉద్యాన నర్సరీల బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని రాజంపేట లో ఉద్యాన నర్సరీలను అధికారులు ఆకస్మికంగా సందర్శించాలని తెలిపారు. ఈ సంవత్సరం అగ్రో ఫారెస్ట్రీ, నేషనల్ బ్యాంబు (వెదురు) మిషన్ లో భాగంగా 2 కోట్ల రూపాయల నిధులతో నర్సరీలలో మొక్కల పెంపకంతో పాటు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన మొక్కలను నాణ్యత ప్రమాణాలు పాటించి తక్కువ ధరకు



అందుబాటులో ఉంచుతామని, మామిడి, వెదురుతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలు, అలంకరణ మొక్కలు పెంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి గుడిమళ్ల సందీప్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులపై సుత్తితో దాడి...

**మెదక్ /కొల్చారం మార్చి 25 (అక్షర కలం):-**

మెదక్ జిల్లా శంకరంపేట్ (ఆర్) పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగరాయి గ్రామంలో బుధవారం మధ్యాహ్న సమయంలో దోపిడి ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి వృద్ధ దంపతులు అంజయ్య, సావిత్రి నివాసంలోకి ప్రవేశించి సుత్తితో దాడి చేసి, వారి వద్ద ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను దోచుకుని బైక్‌పై పరారయ్యాడు. దాడిలో గాయపడిన దంపతులను స్థానికులు వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



ఘటనపై సమాచారం అందుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దుండగులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ, నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ గారి వెంట డియస్పి తూఫ్రాన్ నరేందర్ గౌడ్, సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, ఉన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

# నవాబ్‌పేటలో మెగా హెల్త్ క్యాంప్‌కు జన సందోహం

## ఒంటి గంటలోనే 824 మందికి వైద్య సేవలు -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు మంచి స్పందన

**నవాబ్‌పేట, మార్చి 25. అక్షర కలం:**





గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నవాబ్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఉదయం ప్రారంభమైన ఈ శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి వైద్య సేవలు పొందారు. గ్రామ సర్పంచ్ గీతా రాణి ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంప్‌లో మొత్తం ఆరుగురు స్పెషలిస్టు వైద్యులు పాల్గొని సాధారణ వ్యాధులు నుంచి ప్రత్యేక వైద్య సేవల వరకు పలు విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, తదుపరి చికిత్సలపై వైద్యులు సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో జయరాం నాయక్, తహసీల్దార్ సువర్ణ క్యాంపును సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఉదయం నుంచే క్యాంప్‌కు ప్రజలు భారీగా తరలి రావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం రద్దీగా మారింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 824 మంది రోగులు నమోదు అయి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఈ క్యాంప్ విజయాన్ని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేసి క్యాంప్‌ను విజయవంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మెగా వైద్య శిబిరాలు తరచుగా నిర్వహిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ధన్వాడ సంత బజార్ వేలంపాట రూ.5 లక్షల 12 వేలు...

## - పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు....



**(అక్షర కలం,నారాయణపేట జిల్లా రిపోర్టర్ మార్చి 25, )**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ధన్వాడ సంత బజార్ వేలంపాట కార్యక్రమాన్ని బుధవారం నాడు గ్రామ సర్పంచ్ పి. జ్యోతి సమక్షంలో నిర్వహించారు. సంత బజార్ వేలం పాటలో ధన్వాడ గ్రామానికి చెందిన జుట్ల గోవర్ధన్ గౌడ్ రూ, ఐదు లక్షల 12 వేలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండలం ఎంపీ ఓ వెంకటేశ్వర్ రెడ్డి, ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు అఖిలపక్ష నాయకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,25)**

ధన్వాడ లో ఈనెల 28వ తేదీన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ప్రముఖ ఆధ్యాత్మిక, రాజకీయ నాయకులు హాజరుకానున్నారు.ప్రతిపత్తులుపూజ్య శ్రీ ఆదిత్య పరా స్వామీజీకామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటేపల్లి వెంకటరమణ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ,హిందూ వాహిని నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హిందూ బంధువులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నిర్వాహకుల సమాచారం ప్రకారం, ఈ కార్యక్రమం స్థానిక సమాజాన్ని ఐక్యం చేసే అవకాశంగా మారనుంది.

# 28 న మరికల్ సంతబజార్ వేలంపాట:

## - గ్రామ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,25)**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఈ నెల 28న మరికల్ సంతబజార్ వేలంపాటు కార్యక్రమం జరుగనుంది. మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు.గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, “గత సంవత్సరం మరికల్ సంతబజార్ రూ.11.50 లక్షలకు వేలంపడింది. ఈసారి పాల్గొనేవారు డిపాజిట్‌గా రూ.50 వేల చెల్లించి పాల్గొనాలి” అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మరికల్‌లో రాగి అంబలి కేంద్రం ప్రారంభం ;

## శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, మార్చ్,25)**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బుధవారం మహబూబ్‌నగర్ రహదారిపై ఉన్న పెట్రోల్ బంక్ వద్ద శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో రాగి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మరికల్ మాజీ సర్పంచ్ కస్పే లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఇలాంటి అంబలి కేంద్రాలను నిర్వహిస్తామని సమితి తెలిపింది.ప్రారంభ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ టైలర్ రవికుమార్, కస్పే సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ గోపాల్, గొల్ల కృష్ణయ్య, బీరప్ప జయసింహ, దండు బుగ్గప్ప, శ్రీనివాసులు, నవీన్, నాగరాజు, భూపాల్ రెడ్డి, ఆంజనేయులు, అంజి, దండు చిన్న బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,25)**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ నియమాలు పాటించడం అత్యంత కీలకమని పోలీసు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలోని,మరికల్, ధన్వాడ ,నర్వ , తదితర పోలీస్ స్టేషన్లో పరిధిలో అరీవ్ అలీవ్ మూడో విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని, అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించడం అత్యంత అవసరమని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్ చేయడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.అలాగే రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్‌టేకింగ్ సమయంలో నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ప్యూసీ (పియుసి) సర్టిఫికేట్ వంటి అవసరమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు.చిన్నారులు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆ యన తెలిపారు.ప్రజల సహకారం ఉంటేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది వాహనదారులు, యువత పాల్గొన్నారు.

# రామకృష్ణయ్య పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం....

## హాజరైన రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి....

**(అక్షర కలం,నారాయణపేట జిల్లా రిపోర్టర్,మార్చు 25, )**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని రామకిష్టయ్య పల్లి గ్రామంలో



బుధవారం బుధవారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కవిత తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో కుంభం శివకుమార్ రెడ్డికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత తిరుపతయ్య నాయక్, పేట ఎమ్మెల్యే పీఏ మాధవరెడ్డి, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసి రెడ్డి, వార్డు సభ్యులు, ఒగ్గు రాజు, ఎర్ర మల్లప్ప ,జెసిపి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆకట్టుకునే విధంగా సీమంతం షార్ట్ ఫిలిం

## మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25:**

మహిళలను విశేషంగా ఆకట్టుకునే విధంగా సీమంతం షార్ట్ ఫిలిం ఉందని మంచిర్యాల కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సీమంతం షార్ట్ ఫిలింను డిప్యూటీ మేయర్ సల్లా రమ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రమ్య మాట్లాడుతూ, సీమంతం షార్ట్ ఫిలిం మహిళలను విశేషంగా ఆకట్టుకునే విధంగా ఉందని, కథనం, డైరెక్షన్, ఒక సాంగ్ చాలా బాగా చిత్రికించడం జరిగిందని తెలిపారు. అలాగే కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని, మహిళల మనోభావాలకు అనుగుణంగా ఈ సినిమా ఉంటుందని అన్నారు. సినిమాలో నటించిన నటీనటులను ఆదరించి, చానల్ ను సబ్స్క్రైబ్ చేయాలని కోరారు. సినిమా ప్రొడ్యూసర్ అండ్ హీరో, అశోక్ వేముల మాట్లాడుతూ, ఈ విడుదల కార్యక్రమానికి హాజరైన బీసీ సంఘం నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ మేయర్ తమ సినిమా విడుదల చేయడానికి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, చిన్న సినిమాలను ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకొని చిన్న నిర్మాతలను, హీరోలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజ్జెలి వెంకటయ్య, రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, చెలిమెల అంజయ్య, నిర్మాతల మండలి అధ్యక్షుడు కొమ్ము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 25:**

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని మహిళా సమాఖ్యల కొరకు చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955